
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 334 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 19 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## నా వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించింది

- కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా
- కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ వ్యతిరేకి
- వీరసావర్కర్‌ను అవమానించినదీ, ఎమర్జెన్సీ విధించినదీ కాంగ్రెస్ పార్టీయే
- రాజ్యాంగ విలువలన్నింటినీ వాళ్లు కాలరాసారు
- తొలుత జనసంఘ్, ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూనే ఉన్నాయి



## ఎస్సీ, ఎస్టీలను కాంగ్రెస్ అవమానిస్తోంది

- కాంగ్రెస్‌కు గట్టి కౌంటరిచ్చిన ప్రధాని మోదీ
- అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి కాంగ్రెస్ ప్రయత్నం
- షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోందో ప్రజలు చూస్తూనే ఉన్నారు
- 'కాంగ్రెస్ పార్టీ, దాని కుళ్లిన పర్యావరణ వ్యవస్థ రాజ్యాంగ నిర్మాతైన బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడాన్ని ద్వేషపూరిత అబద్దాలు దాచగలవని భావిస్తే.. వారంతా పొరపాటుపడినట్టే

# ఆ ఇద్దరు కలిసి దేశ పరువు తీశారు

- దేశంలో వ్యాపారం చేయాలంటే లంచం ఇచ్చే పరిస్థితిని తెచ్చారు
- అదానీ అవినీతిపై మోదీ ఎందుకు మాట్లాడటం లేదు
- అదానీపై విచారణ జరిపించాలని డిమాండ్
- భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని విమర్శ
- అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ ఏంటో చెప్పాలి
- బీజేపీ పెద్దల కాళ్ళు మొక్కి అరెస్టును తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.




హైదరాబాద్

ప్రధాని మోదీ, బీజేపీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను కాంగ్రెస్ పార్టీ పెంపొందించిందని... మోదీ, అదానీ కలిసి దేశ పరువు తీసేశారని విమర్శించారు. అదానీ అవినీతిని మోదీ ఎందుకు ప్రశ్నించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదానీపై వచ్చిన ఆరోపణలు, మణిపూర్ అల్లర్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రాజ్ భవన్ సమీపంలో సీఎం ధైరాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ, అదానీ అనుబంధం మన దేశ ప్రతిష్ఠను దెబ్బ తీస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. అదానీ, మణిపూర్ అంశాలపై ప్రధాని మౌనంపై దేశవ్యాప్త నిరసనలకు ఏఐసీసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ర్యాలీ చేపట్టారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్‌కు ర్యాలీగా కాంగ్రెస్ నేతలు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దేశంలో వ్యాపారం చేయాలంటే లంచం ఇచ్చే పరిస్థితిని తెచ్చారని మండిపడ్డారు. అదానీ, ప్రధాని - మిగతా3లో

# ధరణి స్థానంలో భూభారతి



- 'ధరణి పోర్టల్‌లో ఆస్తుల వివరాలు తెలుసుకునే పరిస్థితి లేదు
- కానీ భూ భారతిలో వివరాలు అన్నీ ఉంచుతాం'
- శాసనసభలో భూభారతి బిల్లు
- ప్రవేశ పెట్టిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు తలెత్తాయ్

హైదరాబాద్

శాసనసభలో భూభారతి బిల్లును రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా భూభారతి బిల్లుకు సంబంధించిన ముఖ్యాంశాలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభకు వివరించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూభారతిని తీసుకొస్తున్నాం. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లిఖితపూర్వకంగా సూచించిన అంశాలను పొందుపరిచాం. ముసాయిదా బిల్లును 40 రోజులు వెబ్‌సైట్‌లో ఉంచాం. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టాం. - మిగతా3లో



## జేపీసీలో ప్రియాంకాగాంధీ!

- 'వన్ నేషన్, వన్ ఎలక్షన్‌బిల్లుపై ఏర్పాటు కాబోతున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ
- ప్రియాంకాగాంధీతోపాటు మనీష్ తివారి, సుఖ్‌దేవ్ భగత్, రణ్‌దీప్ సుర్జేవాలాకు కూడా జేపీసీలో చోటు
- ఒకే దఫా ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఒక బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చింది

## జగద్గిరిగుట్ట లోని కిరాణ షాపు లో 40 రూపాయలకే

# గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న బిహారీ

**కిరాణా షాపులో గంజాయి రవాణా గుట్టు రట్టు చేసిన బాలానగర్ ఎస్ ఒటి పోలీసులు**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 18**

కిరాణా షాపు గంజాయి అమ్మకాలకు అడ్డా గా మారింది. ఇళ్ల మధ్యలో పోలీసుల కళ్ళు గప్పి గత కొంత కాలంగా కిరాణా దుకాణం లో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న ఓ నిందితుడిని బాలానగర్ ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు వద్ద నుంచి 13 కేజీల 75 గ్రాముల గంజాయి చాక్లెట్లు ను బాలానగర్ ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కుత్బుల్లాపూర్ జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని రింగ్ బస్తీలో నివాసముంటున్న బీహార్ కు చెందిన సునీల్ కుమార్ ఝా అనే వ్యక్తి గత కొంత కాలంగా కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో గంజాయి అమ్మకాలను మార్గంగా ఎంచుకున్నాడు. ఉత్తరప్రదేశ్, బీహార్ నుండి గంజాయి రవాణా చేస్తున్న ముఠాతో పరిచయం పెంచుకున్న సునీల్ కుమార్ గత మూడు నెలలుగా గంజాయి అమ్మకాలను చేపడుతున్నారు .కిరాణా షాపులో గంజాయి చాక్లెట్ లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు.

**40 రూపాయలకే గంజాయి చాక్లెట్లు**

ప్రతి ఒక్కరికి గంజాయి చేరాలని దురుద్దేశ్యంతో వ్యాపారులు తక్కువ ధరకే గంజాయిని విక్రయిస్తూ వారి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. గంజాయి వ్యసనం ఉన్న వ్యక్తులకు జగద్గిరిగుట్ట కిరాణా షాపులో 20 రూపాయలకు ఒక చాక్లెట్ చొప్పున అమ్మకాలు చేపడుతున్న సునీల్ కుమార్ ఝా తనదైనశైలిలో గంజాయి విక్రయించడం లో ప్రతిభ కనబరుస్తున్నారు. ఉదయం వచ్చిన వ్యక్తి చాక్లెట్ కొని వెళ్తే మళ్లీ అదే వ్యక్తికి సాయంత్రం విక్రయించే వాడు కాదని సమాచారం. ఈ గంజాయి దందా పై దృష్టి సారించిన బాలానగర్ ఎస్ఓటి బృందం చాకచక్యంగా వ్యవహరించి అక్రమ గంజాయి రవాణా గుట్టు రట్టు చేశారు. 13 కేజీల గంజాయి చాక్లెట్లు ను స్వాధీనం చేసుకొని నిందితుడు తో పాటు, పట్టుకున్న గంజాయిని జగద్గిరిగుట్ట పోలీసులకు అప్పగించారు. ఈ విషయంపై జగద్గిరిగుట్ట సీఐ ను వివరాలు కోరెందుకు ప్రయత్నించగా ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం.



## ఆ పథకం తెచ్చి

# భూదందా చేశారు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములు పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యాయి
- సుమారు రూ. 1.50 లక్షల కోట్ల విలువైన భూములు చేతులు మారాయి
- ఓ వ్యక్తి గత రెండు, మూడేళ్లపాటు ప్రతి రోజూ ఇదే చేశారు
- పార్ట్-బి భూములన్ని సక్రమం చేసుకున్నారు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ధరణి పేరుతో పెద్దఎత్తున భూ బదలాయింపు దందా జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములు పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యాయని భట్టి ధ్వజమెత్తారు. సుమారు రూ. 1.50 లక్షల కోట్ల విలువైన భూములు చేతులు మారాయని ఉపముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఈ భూ దందాతో పోల్చితే కాళేశ్వరం వ్యవహారం చిన్న విషయమని ఆయన చెప్పారు. ఓ వ్యక్తి గత రెండు, మూడేళ్లపాటు ప్రతి రోజూ ఇదే చేశారని, పార్ట్-బి భూములన్ని సక్రమం చేసుకున్నారని భట్టి ఆరోపించారు. దీని మ్నొత్తాన్ని ఫోరెన్సిక్ ఆడిట్ - మిగతా3లో

## సిఎంఆర్ ఎంఎల్ ఆర్ విద్యార్థులకు
# సైబేజ్ ఖుష్బూ స్కాలర్ షిప్ లు అందజేత

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబరు 18:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డిఎల్ఎఫ్ బిల్డింగ్ లోని సైబేజ్ సాఫ్ట్ వేర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా బుధవారం సైబేజ్ ఖుష్బు ప్రోగ్రాం ద్వారా కండ్లకోయ, మేడ్చల్ జిల్లాలో లో ఉన్న సిఎంఆర్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి 19 మంది స్టూడెంట్స్ మరియు దుండిగల్ లో ఉన్న ఎమ్ ఎల్ అర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో 14 మంది స్టూడెంట్స్ బి. టెక్ మొదటి సంవత్సరం చదువుతూ ఫీజులు చెల్లించడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థిని విద్యార్థులకు 30 లక్షల 30 వేల సైబేజ్ ఖుష్బు స్కాలర్ షిప్ ను వారి కాలేజీ ఫీజులు, హాస్టల్ ఫీజులు చెల్లించడానికి సైబేజ్ సాఫ్ట్ వేర్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ మామునురు, వైస్ ప్రెసిడెంట్ పుచ్చ వెంకటేశ్వర శర్మ లు కలిసి అర్హులైన విద్యార్థులకి చెక్కులను అందచేశారు. సైబేజ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ మాట్లాడుతూ కష్టపడి బాగా చదువుకొని తల్లి తండ్రులకి మంచి పేరు తీసుకు రావాలని, బాగా చదివితే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు వస్తాయని భవిష్యత్ కూడా బాగుంటుందని వారికి బి. టెక్ అయిపోయేంత వరకు నాలుగు సంవత్సరాలు సైబేజ్ ఖుష్బు ప్రోగ్రాం ద్వారా ప్రతి సంవత్సరం స్కాలర్ షిప్ ను అందిస్తామని తెలిపారు ..సి.ఎం.ఆర్ కాలేజ్ నుండి చంద్రశేఖర్ మరియు ఎమ్.ఎల్.ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సైబేజ్ ఖుష్బు స్కాలర్షిప్ కోసం సిఎం ఆర్ మరియు ఎంఎల్ అర్ కాలేజీ ను సెలెక్ట్ చేసుకోవడం పేద విద్యార్థులకి స్కాలర్ షిప్ అందిస్తూ ఉన్నత చదువు కోసం చేయూత నివ్వడం చాలా సంతోషకరం అని సైబేజ్ సిఎస్ ఆర్ హెడ్ రీతూ నతని కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు వారి తల్లి తండ్రులు సైబేజ్ ఖుష్బు స్కాలర్ షిప్ కు సెలెక్ట్ అయి స్కాలర్ షిప్ అందుకున్నందుకు చాలా సంతోషించారు. అలాగే పేద పిల్లల చదువు కలలను సాకారం చేస్తున్నందుకు సైబేజ్ కంపెనీ కి సైబేజ్ సిఎస్ ఆర్ టీం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ కాలేజీ నుండి మొదటి సంవత్సరం కోర్స్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి ట్రైనింగ్ హెడ్ రాజశేఖర్ రెడ్డి సైబేజ్ కంపెనీ సీనియర్ ఎక్జిక్యూటివ్ - సిఎస్ ఆర్ సురేష్ అనపురపు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# యువతకు అవకాశం ఇవ్వాలి

కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ మద్దుల

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబర్ 18**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేయాలని, పోటీకి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ మద్దుల కోరారు. బుధవారం ఆయన వీణ వంక మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పదికాలాలపాటు ప్రజా శ్రేయస్సుకు పని చేయాలంటే గ్రామాల్లో యువతకు అవకాశాలు ఇవ్వాలని కోరారు. యువ రక్తం హస్తం పార్టీలో ఉన్నంతగా మరే పార్టీలో లేదని చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో యువతీ యువకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ప్రాధాన్యత నిచ్చి పోటీకి అవకాశం కల్పించాలని అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో స్థానికంగా బలం కలిగిన కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వీణవంక మండల పరిధిలో కొమ్మిడి రాకేష్ రెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులు బలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర స్థాయిలో ఏఐసీసీ అగ్రనేత లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మార్గదర్శనం లో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అభ్యర్థించారు. గత పాలకుల మాదిరిగా పాతవారికే మళ్లీ ప్రయారిటీ ఇస్తే గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఈ విషయాలన్నిటిని నిశితంగా గమనించి.. యువతకు లోకల్ బాడీ ఎలక్షన్స్ లో హైయెస్ట్ ప్రయారిటీ ఇచ్చి.. పోటీకి పెద్దపీట వేయాలని కోరారు. పార్టీ పెద్దల మార్గదర్శనంలో యువత చక్కగా పనిచేసే అవకాశాన్ని నాయకత్వం పరిశీలించాలని అభ్యర్థించారు.



## అంతర్ రాష్ట్ర వాలీబాల్ పోటీలకు మల్లాపూర్ మండల వాసి రాగిల్లి రాకేష్ ఎంపిక

**షణ్ముఖ వెలుగు న్యూస్ మల్లాపూర్ ప్రతినిధి డిసెంబర్ 18:** కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో జరిగే దక్షిణాది అంతర్ రాష్ట్ర విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలకు మల్లాపూర్ మండలంలోని వివి రావు పేట్ గ్రామానికి చెందిన రాగిల్లి రాకేష్ ఎంపికయ్యారు రాకేష్ ప్రస్తుతం కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. వాలీబాల్ ఆటలో చురుకుగా ఉండటంతో శాతవాహన యూనివర్సిటీ వాలీబాల్ జట్టులో చోటు సంపాదించాడు. దీంతో కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు, బంధువులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు




## మల్లాపూర్ లోని అంబేద్కర్ యూత్
# నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి డిసెంబర్ 18:** మల్లాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ యూత్ కార్యవర్గాన్ని బుదవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పూలేరి రాము, ఉపాధ్యక్షులుగా నల్ల లక్ పతి, ప్రధాన కార్యదర్శిగా భూరం వంశీ, కోశాధికారిగా పెద్దిరెడ్డి లక్ష్మణ్, రైటర్ గా ఆకు తోట నర్సయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా పులేరి రాము మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి రమేష్, మాట్ల సోమయ్య,నల్ల రాజేశ్వర్, రామ నవీన్, మాట్ల శ్రీనివాస్,ఎర్ర రాజు,ఎర్ర భూమయ్య, ఆకు తోట చంద్రయ్య, మేకల సతీష్, సింగారపు అశోక్,కొంపెల్లి రాకేష్, కొంపెల్లి రాజు, దామెర నర్సయ్య,రామ లక్ష్మణ్, తేలు రాజేష్, ఆకుతోట రంజిత్ , అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## కోజన్ కొత్తూరు గ్రామానికి చెందిన యాత్రికుల పై
# రాళ్ళు కత్తులతో దాడి - బంగారం బ్యాగులు దోపిడీ

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 18:** వనపర్తి జిల్లా పెబ్బేరు శివారులోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న మూత్ర శాలల వద్ద ఆగి ఉన్న కారుపై గుర్తుతెలియని దుండగులు కత్తులు,రాళ్లతో దాడి చేసి 14 తులాల బంగారం చోరీ చేసి దారి దోపిడీకి పాల్పడ్డారు. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం కోజన్ కొత్తూరు గ్రామానికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన ఎనిమిది మంది తిరుపతి, అరుణాచలం తదితర తీర్థ యాత్రలకు వెళ్లి తిరిగి వస్తున్నారు. ప్రయాణం చేసి అలసి పోగా నిద్ర పోదామని పెబ్బేరు శివారులోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న భారీ వాహనాలు నిలిపే స్థలంలో కారుని ఆపారు. అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు అకస్మాత్తుగా కత్తులు,రాళ్లతో దాడి చేసి కారులో ఉన్న ఎనిమిది మంది వద్ద పధ్నాలుగు తులాల బంగారం చోరీ చేశారు. వెహికిల్ టాప్ పైన ఉన్న బ్యాగులను ఎత్తుకెళ్లారు. బండిలో ఉన్న మగవారు దుండగులు పై ప్రతి దాడి చేయగా వారు రాళ్ళతో దాడిచేశారు. తెల్లవారుజామున 3:30 గంటలకు ఘటన జరిగింది. వెంటనే బాధితులు 100 కు డయల్ చేయగా స్పందించిన పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ముగ్గురు తీవ్రంగా గాయపడగా మహిళలకు మెడల పై గాట్లు పడి స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, సీఐ రాంబాబు, ఎస్సై హరిప్రసాద్ రెడ్డిలు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. క్లూస్ టీమ్ వారు రక్తపు మరకలు,వేలిముద్రలు వంటి వివరాలను సేకరించారు.





## పొనుగంటి నర్సింహా రావు కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబరు 18:** నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీకి చెందిన పోను గంటి నరసింహారావు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 33000/- ముప్పై మూడు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పి ఎస్ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. అదే విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం లా ఆదుకుంటుందని అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని పి ఎస్ సి చైర్మన్ గాంధీ ఈ సందర్బంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కు సహకారం అందించిన పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో ఏఐకేఎంఎస్ వినతి

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబరు 18:** అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర రుణమాఫీ కల్తీ ఎరువుల నివారణ ఎరువుల ధరల తగ్గింపు కౌలు రైతుల సమస్యలపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక దిక్కు తోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ఎలాంటి షరతులు లేకుండా స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు మద్దతు ధర ఇవ్వాలని అలాగే కొత్త రుణాలు అందించాలన్నారు. క్రిమిసంహారిక ఎరువుల ధరలు తగ్గించి సబ్సిడీ కింద సరఫరా చేయాలని ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే రైతు భరోసా డబ్బులను వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ మామిడాల సోమయ్య అఖిల భారత రైతుకూలీ సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కళ్లెపు అడవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల బాలమల్లేష్ మారుజోడు సిద్దేశ్వర్ ఇక్కిరి బీరయ్య పైసా రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ కూలీలను ఆదుకోవాలి

...సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబరు 18:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి కూలీలకు పని కల్పించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జంగ సరళ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని ఉపాధి కూలీలకు కనీస వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి ఉపాధి పనిని అనుసంధాన విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతు ప్రవీణ్ కొండ బోయిన రవి బిక్షపతి జానమ్మ లక్ష్మి పరుశరాములు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## యాదాద్రి భువనగిరి
## సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడిగా ఎం ఏ ఇక్బాల్ ఎన్నిక

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబర్ 18:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం 3 వ జిల్లా మహాసభల్లో సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ ను రెండవసారి జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో ప్రజా పోరాటాల కోసం మార్గ నిర్దేశం చేసుకోవడంలో జిల్లా మహాసభలు విజయవంతం అయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆలేరు ప్రాంతంలో కార్మికులు కర్షకులు పేదలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పాలకులకు కనువిప్పు కలిగే విధంగా పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ పోరాటాలకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు సిపిఎం పార్టీకి అండగా నిలవాలని కోరారు.



## మహిళలకు కుట్టు మిషన్ ధృవ పత్రాలు పంపిణీ



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 18:** పెబ్బేరు మున్సిపాలిటీలో కుట్టు శిక్షణ పొందిన వారికి ధ్రువ పత్రాలు పంపిణీ చేసిన స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ సాయి లక్ష్మీ కుట్టు శిక్షణ పొందిన వారు సొంతంగా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసుకుని స్వయంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో విహారి కృష్ణ, శ్రీరామ్ కిషోర్,ఇన్ స్ట్రక్టర్ దేవేంద్ర మ్మ,శిక్షణ పొందిన మహిళలు జ్యోతి,జి.కరుణశ్రీ, సరోజ శారద,సువర్ణ, పుష్పలత మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురించి మాట్లాడే అర్హత చెల్మెడ లక్ష్మి నర్సింహా రావు కు లేదు

మేడిపల్లి మండల సోషల్ మీడియా ప్రతినిధి చెట్ పల్లి రాజేశ్వర్



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి డిసెంబరు 18:** వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను విమర్శించే స్థాయి టిఆర్ఎస్ నేత చెల్మెడ నర్సింహా రావు కు లేదని మేడిపల్లి మండల సోషల్ మీడియా ప్రతినిధి చెట్ పెల్లి రాజేశ్వర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించారు ప్రెస్ మీట్ ల పేరుతో కరీంనగర్ నుండి ఆగ మేఘాల మీద వచ్చి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై ఆడి పోసుకున్న చెల్మెడ తీరు చూస్తే చింత సచ్చినా పులుపు చావలేదు అన్న చందంగా ఉన్నదన్నారు. రాజన్న సొమ్మును మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి ఎన్నికలకు ఎత్తుకు పోవాలని చూసిన తీరును గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పై హైకోర్టులో తీర్పు రాజన్న పేరిట 100 కోట్ల రాజన్న జిల్లాలోని కేటీఆర్ ఇలాకాలో 200 ఎకరాల భూ ఆక్రమణల పై చెల్మెడ గారు.! నిజాయితీగా నోరు విప్పాలని అన్నారు. చెల్మెడ ప్రెస్ మీట్ చూస్తుంటే పచ్చకామెర్లు ఓనికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందని నానుడి స్పష్టమైందని అన్నారు దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉందని నియోజకవర్గం ముక్కున వేలేసుకుంటుందని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు కవులు కళాకారులు ఉద్యమకారులను ఈసడించుకున్న గులాబీ గ్యాంగ్ అధికారం దూరం అవ్వగానే, కవుల ను కళాకారులను సంస్కృతి సంప్రదాయాలను ఎత్తుకోవడం మొత్తుకోవడం గులాబీ గ్యాంగ్ గారడి విద్యలకు నిదర్శనం అని అన్నారు. అరి చేతిని అడ్డు పెట్టి సూర్య కాంతిని ఆపలేరని అలాగే అడ్డగోలుగా అరుపులతో ఆరోపణలతో ఆది శ్రీనివాస్ ప్రభావాన్ని ఆపాలనుకోవడం అంతే సత్యమని అన్నారు చెల్మెడ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న నా ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభను చూపాలని విద్యార్థులను ప్రోత్సహించిన సురభి నవీన్




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబర్ 18:** జగిత్యాల పట్టణంలో జరుగుతున్న సీఎం ఖో ఖో టోర్నమెంట్ కు కోరుట్ల పట్టణం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న టీమ్ కు స్పోర్ట్ కిట్లు అందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యతో పాటుగా క్రీడా రంగాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటూ విద్యతో పాటు మీరు ఎంచుకున్న క్రీడా రంగాల్లో కూడా ప్రతిభను చాటి ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించాడు ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు ఖో ఖో మండల అధ్యక్షులు పెండెం గణేష్,వైస్ ప్రెసిడెంట్ జి రవీందర్, వి రాజు,మండల ప్రధాన కార్యదర్శి వాసం నవీన్ కుమార్,క్యాషియర్ వి సంజయ్ కుమార్,శంకర్, రాజేష్,బిజెవైఎం పట్టణ నాయకులు బీజేపీ రాష్ట్ర, జిల్లా,పట్టణ వివిధ పదాదికారులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జీవ శాస్త్ర ప్రతిభ పరీక్షలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన మరిపెడ హైస్కూల్ విద్యార్థిని




**షణ్ముఖ వెలుగు ప్రతినిధి మరిపెడ మండలం డిసెంబర్ 18:** మరిపెడ మున్సిపాలిటీ లోని మరిపెడ ఉన్నత పాఠశాల విద్యార్థిని సోనియా మహబూబాబాద్ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల లో జరిగిన జీవశాస్త్ర ప్రతిభ పరీక్షలో ద్వితీయ స్థానం పొంది, తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రము మెమెంటో స్వీకరించింది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థి సోనియాను గైడ్ టీచర్స్ శౌరి, జహెదాబేగం ను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలో కూడా విజయం సాధించాలని విద్యార్థినిని ఆశీర్వదించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు జనార్దనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, లెనిన్, రమేష్ రెడ్డి, ప్రసాదరావు, సురేష్, బాబురావు, సారయ్య, అనిత, మంజు శ్రీ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో

# సామూహిక అయ్యప్ప మహా పడిపూజ





– ముఖ్య అతిథిగా మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 18:** మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి లో అత్యంత భక్తి శ్రద్ధలతో సామూహిక అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం గురు స్వామి సొడల వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు గ్రామస్థుల సహకారంతో సామూహికంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొన్నారు. అనంతరం గురు స్వాములు, కన్నె స్వాములు స్వామివారికి ఎంతో వైభవోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గ్రామం అంత మారుమోగింది. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణ భక్తి గీతాలు, భక్తి భజనలు ఆలపించారు. చందుర్తి కళా బృందం, విద్యార్థినుల నృత్యాలతో పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కాటి పల్లి ఆదిరెడ్డి ,రుత్త నారాయణ, బట్టు రవి, సింగిరెడ్డి రామిరెడ్డి, బద్దం శ్రీనివాస్, బెజ్జారపు సంతోష్, కన్నె స్వాములు కాటి పెల్లి వినోద్, గడ్డం నవీన్, క్యాతం రమేష్ తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే

# విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది

: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 18:** అసెంబ్లీ శీతాకాల సమావేశాల ప్రశ్నోత్తరాల లో భాగంగా "విద్యార్థులకు విదేశీ విద్య ఉపకార వేతనాలు" అంశంపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించగా ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం లభించలేదు . ఈ ప్రశ్నోత్తరాల లో భాగంగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ, బ్రాహ్మణ, అగ్రవర్ణాల కులాలకు చెందిన పేద, మధ్య తరగతి విద్యార్థులు తమ ఉన్నత విద్యకై, ఉజ్వల భవిష్యత్తు కై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 20 లక్షల రూపాయలను విద్యార్థులకు అందజేస్తూ విదేశీ విద్యను ప్రోత్సహిస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విదేశీ విద్యను నిర్వీర్యం చేస్తూ పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయక విద్యార్థులను - విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తోందని

మూడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రభుత్వం విదేశీ విద్యపై 100 కోట్లు వెచ్చించేందుకు ఎందుకు వెనకాడుతున్నారో ప్రభుత్వం తెలియజేయాలని ప్రశ్నించారు విదేశీ విద్యపై బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రభుత్వం నుంచి పొంతన లేని సమాధానాలు లభిస్తున్నాయి. ఇక్కడ అంకెల గారడే తప్పా విదేశీ విద్య ఆచరణలో ప్రభుత్వానికి నిబద్ధత లేదనేది స్పష్టమవుతోందని అన్నారు విదేశీ విద్య ఉపకార వేతనాలపై ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా...? అని ప్రశ్నిస్తే ఏమీ లేవు అంటూనే మరో పక్క 104 కోట్ల బకాయిలను చూపించడం, అసలు ఎన్ని దఫాలు చెల్లించారు, ఇంకా ఎన్ని దఫాలు పెండింగ్ లో ఉన్నాయంటే సరైన సమాధానం లేదు. మంత్రి దేశీ విద్య ఉపకార వేతనాలపై ఒకటి మరియు రెండవ ఇన్ స్టాల్ మెంట్ పెండింగ్ లో ఉన్నాయని చెబుతున్నారు, గత ప్రభుత్వ హయాం లోనే 2023 డిసెంబర్ వరకు 7801 మంది విద్యార్థుల కోసం దాదాపు 1131.56 కోట్ల రూపాయలు చెల్లించి మొదటి దఫా ఇన్ స్టాల్ మెంట్ పూర్తిగా చెల్లించడం జరిగింది. ప్రభుత్వం మాత్రం రెండు, మూడో దఫా ఇన్ స్టాల్ మెంట్ బకాయిలను చెల్లించాల్సి ఉండగా గత పది సంవత్సరాల విదేశీ విద్య ఉపకార వేతనాల చెల్లింపు పై చర్చిస్తూ సభను, ప్రజలను గందరగోళానికి గురి చేస్తోందని అన్నారు . మేము గత ప్రభుత్వ హయాంలో 20 లక్షల రూపాయలు విదేశీ విద్య ఉపకార వేతనాలకు చెల్లిస్తే.... కాంగ్రెస్ పార్టీ 25 లక్షల రూపాయలు ఇస్తామంటూ మేనిఫెస్టో లో పెట్టి అధికారంలోకి వచ్చి, సంవత్సరం గడుస్తున్నా పెండింగ్ బకాయిలను చెల్లించకపోవడం విచారకరమని కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టు తయారయింది విదేశీ విద్య ఉపకార వేతనాల విద్యార్థుల తీరు. ప్రభుత్వాన్ని నమ్ముకొని విదేశీ విద్య ఉపకార వేతనాలపై విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అక్కడ ఇరుక్కుపోయి, ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు ప్రభుత్వం పదేపదే చెబుతున్న విదేశీ విద్య ఉపకార వేతనాల భవిష్యత్తు ప్రభుత్వ నిర్లక్ష్యంతో నేడు ప్రశ్నార్థకంగా మారిందని ప్రభుత్వంలో నేడు పది శాతం కమీషన్ లు ఇస్తేనే బిల్లులు చెల్లించే పరిస్థితి తయారయింది. ఇకనైనా ప్రభుత్వం పది శాతం కమీషన్ లు బంద్ చేసి విదేశీ విద్య ఉపకార వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

## కోరుట్ల చౌలమద్ది లలో ప్రాథమిక పశు వైద్య

# కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ సత్య ప్రసాద్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబర్ 18:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని సందర్శించి ప్రాథమిక పశు వైద్య కేంద్రం మొదటి అంతస్తులో ఉండడంవల్ల పశుపోషకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పూర్తి ఏర్పాట్లు చేయాలని మండల తహశీల్దార్ పట్టణ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు .కోరుట్ల మండల పశు వైద్యాధికారి తహశీల్దారు లతో కలిసి కోరుట్ల పట్టణంలో తాత్కాలిక నిర్వహణకు అనువైన ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు, అంతక ముందు మెట్ పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో గల ప్రాథమిక పశు వైద్య కేంద్రం సందర్శనలో భాగంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో జరుగుతున్న పశు వైద్య సేవలు గురించి ఆరా తీశారు అలాగే పశు వైద్య కేంద్రంలోని రిజిస్టర్ లను తనిఖీ చేస్తూ పశు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఉన్న అన్ని వసతుల గురించి పరిశీలించారు ముఖ్యంగా వ్యాక్సిన్ స్టోరేజ్ మందుల స్టోరేజ్ ని పరిశీలించారు. మందుల యొక్క వివరాలు తెలుసుకోవడం జరిగింది. ప్రస్తుతం శాఖా పరంగా జరుగుతున్న అఖిల భారత పశు గణన మండలంలో ఏ విధంగా సాగుతుందో తెలుసుకొని ఆన్ లైన్ లో దాని పరిశీలించడం జరిగింది పశువులను ప్రతి గ్రామంలో ఖచ్చితంగా పశు గణన చేయాలని చెబుతూ దాన్ని త్వరితగతంగా పూర్తి చేయాలని ఆదేశించారు . తర్వాత వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కింద చేపట్టిన పలు టీకాల వివరాలను రిజిస్టర్ లో మాత్రమే కాకుండా ఆన్ లైన్ లో నమోదు గురించి తనిఖీలు చేశారు తదనంతరం పశు వైద్య సేవలు మరింత పెంచాలని కృత్రిమ గర్భోత్పత్తి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మేలు జాతి అభివృద్ధి జరిగేటట్లు చూడాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, సహాయ సంచాలకులు డాక్టర్ బి నరేష్, పశు వైద్య కేంద్ర పశు వైద్యాధికారి డాక్టర్ మనీషా, డాక్టర్ సంతోష్ పశు వైద్య సిబ్బంది, మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ , కోరుట్ల ఆర్డిఓ జీవాకర్, సంబంధిత తహశీల్దారు లు, ఎంపీడీవో లు పాల్గొన్నారు.

## మన్నెగూడెం ఆర్ఎంపి డాక్టర్ పడాల గంగాధర్ కు భీమారం మండల ఆర్ఎంపి ల ఆర్థిక సహాయం




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి డిసెంబరు 18:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండలం మన్నె గూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ పడాల గంగాధర్ బ్లాడర్ క్యాన్సర్ తో బాధపడుతుండగా భీమారం మండల ఆర్ఎంపి పిఎంపి సంఘం ద్వారా పది వేల రూపాయలు, జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ వెంకట్రావు పేట తరపున అంగడి ఆనంద్ కుమార్ రెండు వేల రూపాయలు గంగాధర్ కు అందించారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, అందే మహేష్, నరహరి, మహేష్, కైలాసం, నరేష్. నాగరాజ్, ఇస్మాయిల్, నరసింహ చారి, గణేష్, నరేష్, సతీష్, వేణు, అన్ని గ్రామాల ఆర్ఎంపీ పిఎంపి వైద్యులు పాల్గొన్నారు

# రెండవ డివిజన్ ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం:

కార్పొరేటర్ సుభాష్ నాయక్.

– నూతన సిసి రోడ్లు,డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపనలు.





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబర్ 18:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2 వ డివిజన్ పరిధిలోని ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ లు పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ రెండో డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని,మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ సౌజన్యంతో పాలకవర్గ సభ్యుల సహకారంతో 2వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని, అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 03 లో సుమారు 24 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం, కమలా నగర్– ఎం కె బి ఆర్ రోడ్డులో సుమారు 25 లక్షలు నిధులతో సిసి రోడ్లు డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం, శ్రీ సాయి నగర్ కాలనీ ఈస్ట్ లో సుమారు 7 లక్షల నిధులతో డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం, అదేవిధంగా సుమారు 40 లక్షల నిధులతో వరద నీటి డ్రైనేజీ క్యాప్చర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని,త్వరలోనే పనులను ప్రారంభిస్తామని సుభాష్ నాయక్ అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు,వివిధ కాలనీ లా అధ్యక్ష కార్యదర్శులకు కాలనీ వాసులకు కార్పొరేటర్ సుభాష్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘు,డి ఈ సాయినాథ్ గౌడ్, కార్పొరేటర్లు భీమి రెడ్డి నవీన్ రెడ్డి, మద్ది యుగంధర్ రెడ్డి,ఏంపల్ల అనంతరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి,పప్పుల అంజిరెడ్డి, మాడుగుల చంద్రారెడ్డి, యాచారం మహేష్, కుర్ర శ్రీకాంత్, కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి,ఇర్ఫాన్, జలంధర్ రెడ్డి, మణి రాం నాయక్,శ్రీలత, శారదా, జయేందర్ ,సునీల్, ప్రశాంత్ సౌత్ పంచవటి కాలనీ అధ్యక్షులు నరసింహ రావు,ప్రధాన కార్యదర్శి సుబ్బారావు,కాలనీ కార్యవర్గ సభ్యులు,ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీ అధ్యక్షులు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి,కాలనీ కార్యవర్గ సభ్యులు, ఎస్వి కాలనీ అధ్యక్షులు రాధాకృష్ణ రావు,జనరల్ సెక్రెటరీ నరసయ్య కాలనీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలను కాంగ్రెస్ అవమానిస్తోంది



ఉప్పు–నిప్పులా ఉండే బీజేపీ, కాంగ్రెస్ మధ్య కొత్త వివాదం రాజుకుంది. అంబేద్కర్ కేంద్రంగా కొత్త రగడ మొదలైంది. నిన్న రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు, ఉభయసభల్లో దుమారం రేపాయి. అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్షాల ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోందో ప్రజలు చూస్తూనే ఉన్నారని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. ట్విట్టర్ వేదికగా ఆరు అంశాలతో కూడిన థ్రెడ్‌ను ఆయన పోస్ట్ చేశారు. 'కాంగ్రెస్ పార్టీ, దాని కుళ్లిన పర్యావరణ వ్యవస్థ రాజ్యాంగ నిర్మాతైన బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడాన్ని ద్వేషపూరిత అబద్ధాలు దాచగలవని భావిస్తే.. వారంతా పొరపాటుపడినట్టేనని. భారతదేశ ప్రజలు ఓ రాజవంశం నాయకత్వంలోని పార్టీ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోంది.? అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, ఎస్సీ, ఎస్టీలను అవమానపరిచేందుకు అవసరమైన ప్రతీ అవకాశాన్ని వదులుకోకపోవడాన్ని గమనిస్తున్నారని' ప్రధాని మోదీ పేర్కొన్నారు.

గత 10 ఏళ్లుగా తమ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు సర్వశక్తులు ఒడ్డిస్తోందని అన్నారు. రంగం ఏదైనా కూడా.. 25 కోట్ల మంది పేదరికాన్ని నిర్మూలించడమే కాకుండా.. SC/ST చట్టాన్ని సైతం బలోపేతం చేశామన్నారు. అంతేకాకుండా అంబేద్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ద ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు ప్రధాని మోదీ. దశాబ్దాలుగా చైత్య భూమికి సంబంధించిన భూమి సమస్య పెండింగ్‌లో ఉంది. తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించడమే కాకుండా.. తాను ఆ ప్రాంతంలో ప్రార్ధనకు కూడా వెళ్లానని అన్నారు. అంబేద్కర్ తన చివరి సంవత్సరాల్లో గడిపిన అలీపూర్ రోడ్డును కూడా తామే అభివృద్ధి చేశామన్నారు. అలాగే లండన్‌లో అంబేద్కర్ నివసించిన ఇంటిని కూడా ఎన్డీఏ ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ప్రధాని మోదీ ట్విట్టర్‌లో తెలిపారు.


ఈ మధ్య అంబేద్కర్ అంబేద్కర్ అనడం కొందరికి ఫ్యాషన్ అయిందంటూ నిన్న రాజ్యసభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయగానే.. కాంగ్రెస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై రాహుల్ మండిపడ్డారు. మనుస్మృతిని నమ్మేవాళ్లకు అంబేద్కర్‌తో నిస్సందేహంగా ఇబ్బందే అంటూ రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు. పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్‌తోపాటు, విపక్ష ఎంపీలు నిరసనలకు దిగారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మిస్టర్ షా దళితుల చిహ్నాన్ని అవమానించారని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు. ఈరోజు పార్లమెంట్ సమావేశమైనప్పుడు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు బీఆర్ అంబేద్కర్ ఫోటోలు పట్టుకుని నిరసన తెలిపారు. బిఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎలా పక్కన పెట్టిందనే దానిపై షా చేసిన వ్యాఖ్యలను చూపని ఒక చిన్న వీడియో క్లిప్‌ను కాంగ్రెస్ ప్రసారం చేసిందని బిజెపి నాయకులు ఆరోపించగా, ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీపై దాడిని పెంచారు మరియు హెూం మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పిల్లలు పుట్టకుండా మావోయిస్టుల ఆపరేషన్లు



**రాయ్‌పూర్ :** మావోయిస్టులను పూర్తిగా ఏరివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారిని జనజీవన స్రవంతిలోకి ఆహ్వానిస్తున్నాయి. వారికి జీవనోపాధి కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాయి. ఆయుధాలను వదిలి అజ్ఞాతం వీడిలాని విజ్ఞప్తి చేస్తున్నాయి. అయినా అడవుల్లోనే ఉండి ఉద్యమం చేసేవారికి వార్నింగ్ ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా ఓ అంశం ఆసక్తికరం గా మారింది.కేంద్ర హోంమంత్రి అమిత్ షా జగదల్‌పూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అస్సాం రాష్ట్రాలకు చెందిన మాజీ మావోయిస్టులతో కాసేపు మాట్లాడారు. ఈ సమయంలో.. తెలంగాణకు చెందిన ఓ మాజీ మావోయిస్టు అమిత్ షాకు ఆసక్తికరమైన విషయం చెప్పారు.'సీనియర్ మావోయిస్టు నేతల ఆదేశాల మేరకు పెళ్లికి ముందు తాను పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకోవాల్సి వచ్చింది. జనజీవన స్రవంతిలో కలిశాక తిరిగి దానికి విరుగుడు శస్త్రచికిత్స చేయించుకున్నా. ప్రస్తుతం ఓ బాబు ఉన్నాడు. పిల్లలు పుడితే ఉద్యమంపై అంతగా దృష్టిపెట్టరన్న ఉద్దేశంతో.. మావోయిస్టు నేతలు తమ దళ సభ్యులకు అలా ఆపరేషన్లు చేయిస్తుంటారు' అని మాజీ మావోయిస్టు అమిత్ షాకు చెప్పారు.మాజీ మావోయిస్టులతో మాట్లాడటం తనకు చాలా సంతోషంగా ఉందని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఉద్యమాన్ని వీడి లొంగిపోయేలా మాజీ సహచరులకు సందేశం పంపించాలని వారికి సూచించారు. లేనిపక్షంలో భద్రతా బలగాల చేతుల్లో వారికి చావుదెబ్బ తప్పదని హెచ్చరించారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టురహితంగా మారుతుందని.. అమిత్ షా స్పష్టం చేశారు.సామ్రాజ్యవాదులు, దేశ, విదేశీ కార్పొరేట్లు, దోపిడీ పాలకుల సొంత లాభాల కోసమే.. భారతదేశంలో మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో ఈ నరమేధం కొనసాగుతుందని.. ఆ పార్టీ దళ సభ్యులు ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉండి దేశ సంపదను, శ్రమను కారు చౌకగా అమ్మడానికి, దోపిడీ అనుకూల విధానాలు సరళం చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు.దేశ వనరులను, శ్రమను కాపాడే లక్ష్యంతో మావోయిస్టు పార్టీ నాయకత్వంలో పీడిత ప్రజల వైపు పోరాడుతున్నామని మావోయిస్టు దళ సభ్యులు చెబుతున్నారు. ఈ ప్రజా పోరాటాలు వారి సొంత లాభాలకు అడ్డుగా మారడంతో.. మావోయిస్టు పార్టీని, పీడిత ప్రజలను నిర్మూలించాలని పథకం పన్నారని ఆరోపిస్తున్నారు. దోపిడీ వర్గాలు తమ ఆర్థిక సంక్షోభాలను, తమ మార్కెట్ విస్తరణను యుద్ధం ద్వారా పరిష్కరించుకోవాలనుకుంటారని ఫైర్ అవుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తున్నాయని మావోయిస్టు పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్లకు దోచిపెట్టడంలో, మావోయిస్టు పార్టీని నిర్మూలించడంలో బీజేపీ, కాంగ్రెస్‌లు వేర్వేరు కాదంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామని.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి సాయుధ బలగాల మద్దతుతో పాటు ఆర్థిక బలం కావాలన్నారని.. ఆనాటి నుంచి కాంగ్రెస్ మావోయిస్టు పార్టీపై నిర్బంధాన్ని పెంచిందని అంటున్నారు.

## నా వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించింది



**న్యూఢిల్లీ:** రాజ్యాంగంపై రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో బాబాసాహెబ్ అంబేద్కర్‌పై తాను మాట్లాడిన మాటలను కాంగ్రెస్ పార్టీ వక్రీకరించిందని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. కాంగ్రెస్ వక్రీకరణలను తాను ఖండిస్తున్నట్లు బుధవారం నాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ వ్యతిరేకి అని, రిజర్వేషన్లు, రాజ్యాంగానికి వ్యతిరేకమని విమర్శలు గుప్పించారు. వీరసావర్కర్‌ను అవమానించినదీ, ఎమర్జెన్సీ విధించినదీ కాంగ్రెస్ పార్టీయేనని, రాజ్యాంగ విలువలన్నింటినీ వాళ్లు కాలరాసారని అన్నారు. "నా మాటలను వాళ్లు వక్రీకరించారు. ఇంతకుముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలను సైతం ఎడిట్ చేశారు. ఎన్నికలు జరుగుతున్నప్పుడు నా స్టేట్‌మెంట్లను ఎడిట్ చేశారు. ఈరోజు సైతం నా ప్రకటనను వక్రీకరిస్తూ ముందుకొచ్చారు. నేను మాట్లాడిన పూర్తి స్టేట్‌మెంట్‌ను పబ్లిక్ ముందుకు తీసుకురావాలని మీడియాను కోరుతున్నాను. అంబేద్కర్‌ను ఎన్నడూ విమర్శించని పార్టీకి చెందిన వాడిని నేను. తొలుత జనసంఘ్, ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూనే ఉన్నాయి. భారతీయ జనతా పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అంబేద్కర్ సిద్ధాంతాల వ్యాప్తి చేస్తూనే వచ్చాం. రిజర్వేషన్ల పటిష్టతకు బీజేపీ పాటుపడింది. ఈ విషయం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు కూడా చెప్పదలచుకున్నాను. ఆయన రాహుల్ గాంధీ ఒత్తిడిలో చిక్కుకున్నారు" అని అమిత్‌షా అన్నారు. కాంగ్రెస్ పార్టీనే బీఆర్ అంబేద్కర్‌కు 'భారత రత్న' ఇవ్వకుండా, లోక్‌సభ ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి చేయాల్సినదంతా చేసిందని ఆరోపించారు

## జేపీసీలో ప్రియాంకాగాంధీ..!



'వన్ నేషన్, వన్ ఎలక్షన్‌బిల్లుపై ఏర్పాటు కాబోతున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ కి చోటు కల్పిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఏదైనా బిల్లును జేపీసీకి పంపినప్పుడు ఆ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసే జేపీసీలో ప్రతిపక్ష ఎంపీలకు కూడా చోటు కల్పిస్తారు. అయితే తమ పార్టీ తరఫున ఎవరిని జేపీసీలో సభ్యులుగా చేర్చాలనే విషయంలో ప్రతిపక్ష పార్టీలే తుది నిర్ణయం తీసుకుంటాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ.. ప్రియాంకాగాంధీ వాద్రాను వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ఏర్పాటు కాబోయే జేపీసీలో సభ్యురాలిగా చేరుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రియాంకాగాంధీతోపాటు మనీష్ తివారి, సుఖ్‌దేవ్ భగత్, రణ్‌దీప్ సుర్జేవాలాకు కూడా జేపీసీలో చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది. దేశమంతటా ఒకే దఫా ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఒక బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం బిల్లుపై సమగ్ర అధ్యయనం కోసం జేపీసీకి పంపాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై లోక్‌సభ ఓటింగ్ నిర్వహించి జేపీసీకి పంపాలని నిర్ణయించారు.

## రూ.22,280 కోట్ల విలువైన మాల్యా, చోక్సీ ప్రాపర్టీలు సీజ్




**న్యూఢిల్లీ:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన విచారణలో భాగంగా అనేక కేసులకు సంబంధించిన ప్రాపర్టీలను సీజ్ చేసి అటాచ్ చేసింది. ఆర్థిక నేరాలకు లింకున్న ఆ ప్రాపర్టీలను స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి సీతారామన్ బదులిస్తూ.. విజయవంతంగా ఈడీ సుమారు 22,280 కోట్ల విలువైన ప్రాపర్టీలను సీజ్ చేసినట్లు చెప్పారు. దీంట్లో విజయ్ మాల్యాకు చెందిన 14,131.6 కోట్లు ఆస్తి ఉన్నట్లు తెలిపారు. ఇక నీరవ్ మోదీ కేసులో 1,052.5 కోట్ల ఆస్తుల్ని బ్యాంకులు జప్తు చేసుకున్నట్లు చెప్పారు. నేషనల్ స్పాట్ ఎక్స్‌చేంజ్ స్కామ్‌లో 17.47 కోట్లు బ్యాంకులు సీజ్ చేశాయన్నారు. ఎస్‌ఆర్ఎస్ గ్రూపుకు చెందిన 20.15 కోట్లు, రోజ్ వాలీ గ్రూపుకు చెందిన 19.40 కోట్లు, సూర్య ఫార్మసీకి చెందిన 185.13 కోట్లు, నౌషేరా షేక్ గ్రూపుకు చెందిన 226 కోట్లు, నాయుడు అమృతేశ్ రెడ్డికి చెందిన 12.73 కోట్ల ప్రాపర్టీలను బ్యాంకులు స్వాధీనం చేసుకున్నాయి. మోహుల్ చోక్సీకి చెందిన 2,565.90 కోట్ల విలువైన ప్రాపర్టీలను బ్యాంకులు స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

## కేంద్ర మంత్రి ప్రయాణిస్తున్న విమానం దారి మళ్లింపు.. ఎందుకంటే?



**అమరావతి :** కేంద్ర రక్షణ సహాయ మంత్రి సంజయ్‌సేథ్ ప్రయాణిస్తున్న విమానానికి వాతావరణం అనుకూలించక పోవడంతో ముందు జాగ్రత్తగా విమానాన్ని హైదరాబాద్‌కు దారి మళ్లించారు. నౌకాదళం హైడ్రో గ్రాఫిక్ సర్వేల కోసం ఉద్దేశించిన ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను విశాఖ నావెల్ డాక్ యార్డ్?లో ఉదయం జరగనున్న కార్యక్రమానికి జాతికి అంకితం చేసే కార్యక్రమానికి ఆయన విమానాశ్రయంలో బయలు దేరారు. విమానంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో విమానాన్ని దారి మళ్లించడంతో కార్యక్రమాన్ని మధ్యాహ్నానికి వాయిదా వేశారు. కోల్?కత్తాలోని జీఆర్ఎస్ఈలో దేశీయంగా 80 శాతం పరికరాలతో ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక నిర్మాణం జరిగింది. 110 మీటర్ల పొడవు, 3800 టన్నుల బరువైన ఈ నౌకను రెండు ఇంజిన్లతో రూపకల్పన చేశారు. అత్యాధునిక హైడ్రో గ్రాఫిక్ ఓషనో గ్రాఫిక్ సర్వే పరికరాలతో ఈ నిర్దేశక్?ను తీర్చిదిద్దారు. హైడ్రోగ్రాఫిక్ సర్వేలకు సంబంధించిన రెండో నౌక ఇదే కావడం గమనార్హం . గతంలో 32 ఏళ్ల పాటు భారత నౌకాదళంలో సేవలందించి 2014లో వీడ్కోలు తీసుకున్న నిర్దేశక్ స్థానంలో ఈ కొత్త నౌక రూపుదిద్దుకుంది. 25 రోజుల పాటు నిరంతరాయంగా 18 నాట్ల గరిష్ట వేగంతో ప్రయాణించడం ఈ నౌక ప్రత్యేకత అని నౌక అధికారులు తెలిపారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com